


# 11th October, 2018

To spread awareness of the gender inequality and Women Empowerment, Women Empowerment Cell of KBN College celebrated International Day of Girl Child on 11th October, 2018. On that day Smt G. Anandi, 3rd Additional Senior Civil court Judge, invited as chief Guest. On that she explained the students about the importance of celebrating the day and also said that every girl student should know their legal rights.

She also said that girl abusing, child marriage and killing of girl foetus should be prevented. Celebrating this day is an initiative to spread the awareness of such women related issues in the society.





Smt G. Anandi, 3rd Additional Senior Civil court Judge, addressed the students






## Paper Clippings



మాట్లాడుతున్న న్యాయమూర్తి ఆనంది

### బాలికలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి

▸▸ న్యాయమూర్తి ఆనంది

**వన్‌టౌన్, అక్టోబరు 12 :** బాలికలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని మూడో అదనపు సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జి.ఆనంది అన్నారు. అంతర్జాతీయ బాలికల పరిరక్షణా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొత్తపేటలోని కేబీఎన్ కళాశాల మహిళా సాధికారత వేదిక, జిల్లా మండల న్యాయ సేవా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో శుక్ర వారం బాలికల హక్కులపై సదస్సు నిర్వ హించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఆనంది మాట్లాడుతూ బాలికల పరిరక్షణకు, వారి హక్కులకు సంబంధించి చట్టం అండగా ఉంటుందన్నారు. విద్యార్థినులు తమకు జరిగిన కష్టాన్ని, నష్టాన్ని గురించి చట్టానికి తెలియజేసే విధానాన్ని వివరించారు. కళాశాల ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన సదస్సులో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఈ.వరప్రసాద్, కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ కృష్ణవేణి పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Sat, 13 October 2018
https://epaper.andhraj

### బాలికలు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలి



మాట్లాడుతున్న న్యాయమూర్తి జి. ఆనంది

వన్‌టౌన్, అక్టోబర్ 12 (ప్రభన్యూస్): బాలికలు ఆత్మస్థైర్యాన్ని పెంపొం దించుకోవాలని మూడో అదనపు సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి జీ. ఆనం ది చెప్పారు. అంతర్జాతీయ బాలికల పరిరక్షణా దినోత్సవం సందర్భంగా పాతబస్తీలోని కేబియన్ కళాశాలలో మహిళా సాధికారత వేదిక, జిల్లా మండల న్యాయ సేవా విభాగం సంయుక్త ఆధ్వర్యంలో బాలికల హక్కులపై సదస్సు కార్యక్ర మాన్ని శుక్రవారం నిర్వహించారు.ముఖ్యఅతిథిగా హాజరైన ఆనంది మాట్లాడు తూ బాలిక పరిరక్షణకు, వారి హక్కులకు సంబంధించి చట్టం అండగా ఉంటుందన్నారు.

బాలికల పరిరక్షణకు అందరూ తోడ్పాటునందించాల న్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం పలు అవగాహన కార్యక్రమాల ను నిర్వహిస్తుందన్నారు. మహిళల పరిరక్షణ విషయంలో చట్టం అండగా ఉం టుందన్నారు. విద్యార్థినులు తమకు జరిగిన కష్టాన్ని, నష్టాన్ని గురించి చట్టానికి తెలియజేసే విధానాన్ని వివరించారు. సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు మాట్లాడుతూ తమ కళాశాలలో సగానికి పైగా బాలికలు చదువుకుం టున్నారన్నారు. విద్యార్థినుల పరిరక్షణకు సంబం ధించి కూడా చాలా కఠినంగా ఉంటామని వివరించారు. విద్యార్థులు బాలికల పట్ల సద్భావంతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఈ. వరప్రసాద్, కార్యక్రమ కన్వీనర్ డాక్టర్ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Sat, 13 October 2018
epaper.prabhanews.com/c/33076758